GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 338 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 17-06-2025 | పేజీలు : 3

## నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాష

- మెడికల్ కాలేజీలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**టి మీడియా, జూన్ 16,హైదరాబాద్ బ్యూరో :**



వసతుల కల్పనకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్రం నుంచి రావల్సిన నిధులు, అనుమతుల వివరాలు ఇవ్వాలని, కేంద్ర మంత్రి నడ్డాను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలపై ఆయన సమీక్ష చేశారు.విద్య, వైద్య శాఖలపై సమీక్ష నిర్వహించాలి : నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉందని చెప్పారు. ఆసుపత్రుల్లో రోగులు, వైద్యులు, వేళలపై సమాచారం కోసం యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. ప్రతీ నెలా మూడో వారంలో కీలకమైన విద్య, వైద్య శాఖలపై సమీక్ష నిర్వహించాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు. సమీక్షలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతుల కోసం

# రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు

## రైతు నేస్తం ప్రారంభించిన సీఎం రేవంత్

- ఖాతాల్లోకి భరోసా డబ్బులు
- ప్రజలకు సన్నబియ్యం పంపిణీ

**టి మీడియా, జూన్ 16,హైదరాబాద్ బ్యూరో :**





ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రుణమాఫీ చేయలేకపోతే మేం ఆరు నెలల్లోనే చేసి చూపించామని అన్నారు. హైదరాబాద్‌లోని జయశంకర్? వ్యవసాయ వర్సిటీ నుంచి కొత్త వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 1,034 రైతు వేదికల్లో రైతునేస్తం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఇకనుంచి ప్రతి మంగళవారం రైతునేస్తం ద్వారా శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖిని నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి మాట్లాడుతూ, సర్పంచ్‌లకు బిల్లులు పెండింగ్? పెట్టింది గత ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. నేను సీఎం అయ్యేనాటికే సర్పంచ్?ల పదవీకాలం ముగిసిపోయిందని గుర్తు చేశారు. గత సీఎం అందినకాడల్లా అప్పులు చేసి రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితికి దిగజార్చారని తెలిపారు. రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారని వివరించారు.వరి వేస్తే ఉరి వేసుకున్నట్లే అని ఆనాడు పెద్దమనిషి చెప్పారని సీఎం రేవంత్ రెడ్డి దూషించారు. రైతులను వరి వేయొద్దని చెప్పిన పెద్దమనిషి తన ఫామ్‌హౌస్‌లో మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారని, తన ఫాంహౌస్?లో పండించిన వరిని క్వింటాల్?కు రూ.4 వేల చొప్పున అమ్ముకున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలు దొడ్డు బియ్యం తినట్లేదు, ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యం పక్కదారి పట్టిందని వివరించారు. సన్నబియ్యం తినే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రానికి సరిపడా సన్నబియ్యం కావాలంటే సన్నవడ్ల సాగును ప్రోత్సహించాలని భావించామని వివరించారు.

### వ్యవసాయంలో సోలార్ పంపుసెట్లు ఉపయోగించాలి :

అందుకే క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తూ సన్నవడ్ల సాగను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మన రైతులు పండించిన సన్నవడ్లే సన్నబియ్యంగా పేదల కడుపు నింపుతోందన్నారు. వరి దిగుబడిలో ఇవాళ పంజాబ్‌ను అధిమించి తెలంగాణ నంబర్‌వన్‌గా ఎదిగిందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా పథకాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. పదేళ్ల పాటు వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం మళ్లీ వ్యవసాయ పరికరాలు, డ్రిప్‌ను ఇస్తోందన్నారు. రైతులు వ్యవసాయంలో సోలార్? పంపుసెట్లను ఉపయోగించాలని సూచించారు. భూములకు అనుకూలమైన పంటలనే రైతులు పండించాలని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు.

### రైతుల ఖాతాల్లోకిభరోసా డబ్బులు

రైతన్నలకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. రైతుభరోసా డబ్బులు రైతుల ఖాతాల్లోకి జమ అ న్నాయి. ఈ ప్రక్రియ 9 రోజుల పాటు జరగనుంది. ఎకరాలవారీగా కాక అందరికీ రైతుభరోసా డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుంది. కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతుభరోసా నిధులు విడుదల చేశారు.



## 'జన గణన'కు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

### గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర హెూంశాఖ

**టిటి మీడియా, జూన్ 16, ఢిల్లీ బ్యూరో :**

దేశంలో 16 ఏళ్ల తర్వాత చేపట్టనున్న జనగణనపై కేంద్ర హెూంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈసారి జనగణనతో పాటే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. దేశ 16వ జన గణనను 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది.మొత్తం రెండు దశల్లో జరగనున్న జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తి అవుతుందని నోటిఫికేషన్?లో పేర్కొంది. జనగణనతో పాటు కుల గణననూ కూడా అదే సమయానికి పూర్తి చేయనుంది. ఇందుకోసం 2027 మార్చి 1ని రెఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. అంటే ముందు రోజైన ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి 12 గంటల కల్లా జన గణన పూర్తి కానుంది. అంతకుముందే 2026 ఏప్రిల్‌లోనే తొలి విడత హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానుంది. మంచు ప్రభావిత ప్రాంతాలైన లద్దాఖ్, జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో 2026 సెప్టెంబరు ఆఖరు నాటికే జన గణన పూర్తి కానుంది. ఈ ప్రాంతాలకు 2026 అక్టోబరు 1ని రెఫరెన్స్ తేదీగా ప్రకటించింది.జన గణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదు చేసే వెసులుబాటు కూడా ఉంది. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హెూంశాఖ తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది.జనాభా లెక్కల సన్నాహాలను సమీక్షించేందుకు జూన్? 15న దిల్లీలో జరిగిన కేంద్ర హెూంమంత్రి అమిత్? షా అధ్యక్షతన సమావేశం జరిగింది. అందులో కేంద్ర హెూం కార్యదర్శి, రిజిస్ట్రార్ జనరల్, భారత్ జనాభా లెక్కల కమిషన్(ఆర్?జీ, సీసీఐ), ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. జూన్ 16న జనగణన గెజిట్ నోటిఫికేషన్?ను విడుదల అవుతుందని ఆ సమావేశంలో అప్పుడే చెప్పారు. ఇప్పుడు నోటిఫికేషన్ విడుదలైంది.

## ఏసీబీ విచారణకు హాజరైన కేటీఆర్

- రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఆగ్రహం

**టి మీడియా, జూన్ 16,హైదరాబాద్ బ్యూరో :**



రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరచి, విచారణలు, కమిషన్లంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని బీఆర్?ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఫార్ములా-ఈ కేసు ఏసీబీ విచారణకు హాజరైన ఆయన, అంతకు ముందు మీడియాతో మాట్లాడారు. నిజం నిలకడ మీద తెలుస్తుందన్నారు. చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందన్న కేటీఆర్, విచారణకు ఎన్నిసార్లైనా వస్తానని చెప్పారు. ఇప్పటికీ 3సార్లు పిలిచారని, 30 సార్లు పిలిచినా విచారణకు వస్తానని పేర్కొన్నారు. కేసులు పెట్టి ఇబ్బందిపెట్టినంత మాత్రాన ప్రశ్నించడం మానుకోమని చెప్పాపైశాచిక ఆనందం పొందారు : కేసీఆర్, హరీశ్?రావును కాళేశ్వరం కమిషన్ ఎదుట కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి మానసిక, రాక్షసానందం పొందుతున్నారని మండిపడ్డారు. అవసరమైతే అరెస్టు చేస్తారు కావచ్చన్న ఆయన, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం గతంలో జైలుకు వెళ్లొచ్చినట్లు గుర్తుచేశారు. హైదరాబాద్? బ్రాండ్? ఇమేజ్? పెంచే ప్రయత్నం చేశామన్న ఆయన, అందుకు తీసుకున్న నిర్ణయాల్లో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినాలి భయపడేది లేదని, ఒకసారి కాదు, వందసార్లైనా జైలుకు వెళ్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలు చేసేవరకు విడిచిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు.

## యోగా నిర్వహణలో కొత్త రికార్డు

- సీఎం చంద్రబాబు

**టి మీడియా, జూన్ 16, విశాఖ బ్యూరో:**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలంతా కలిసి రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రధాని మోదీ పర్యటనకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఈ నెల 21వ తేదీన విశాఖ ఆర్కే బీచ్‌లో జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లను పరిశీలించారు. యోగా దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టర్, అధికారులు సీఎంకి వివరించారు. యోగా డేకు ఎంత మంది యోగా గురువులు, అభ్యాసకులు హాజరుకానున్నరనే అంశాలపై అధికారులు వివరించారు. వారికి ఎలాంటి ఏర్పాట్లు చేశారో తెలియజేశారు. యోగా వేడుకలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

### ఏర్పాట్లపై ఆరా తీసిన సీఎం

యోగా నిర్వహించబోయే వేదికను మంత్రులు, ఎంపీలతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ నెల 21వ తేదీన వాతావరణ పరిస్థితి ఎలా ఉంది? ఒక వేళ వర్షం వస్తే ఎలాంటి ఏర్పాట్లు చేశారనే విషయాలపై ఆరా తీశారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో యోగా వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. యోగా దినోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. వారికి అవసరమైన తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.యోగా దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన అనంతరం నోవాటెల్?లో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. అనంతరం పీఎం పాలెంలోని వైజాగ్ కన్వెన్షన్స్?లో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని యోగా డేకు జనసమీకరణ విషయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. యోగా వ్యాయామం మాత్రమే కాదు మన జీవన విధానమని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. దాదాపు 326 ప్రదేశాల్లో ఇంచుమించు 5 లక్షల మంది కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సీఎం చంద్రబాబుకు తెలిపారు.



## సైప్రస్‌లో ప్రధాని మోదీ రెండో రోజు పర్యటన

- అత్యున్నత పురస్కారం ప్రదానం

**టి మీడియా, జూన్ 16, ఢిల్లీ బ్యూరో**

ప్రధాని మోదీ సైప్రస్ పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. మోదీ ఎక్కడికి వెళ్లినా ఘనస్వాగతం లభిస్తోంది. సైప్రస్ నికోస్ క్రిస్టోడౌలిడెస్ మోదీకి ఘనస్వాగతం పలికారు. మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారాన్ని(గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మాకరియోస్ ××× ప్రదానం చేశారు. డిజిటల్ , స్టార్టప్ రంగాల్లో ఇరుదేశాలు పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించాయి.సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌కు ధన్యవాదాలు తెలిపారు మోదీ. ఇది తనకు లభించిన గౌరవం కాదని 140 కోట్ల మంది భారతీయులకు లభించిన పురస్కారమన్నారు. సైప్రస్ అధ్యక్షుడితో ఉన్నతస్థాయి చర్చల్లో వాణిజ్యం, సాంకేతికత, విద్య, సాంస్కృతిక మార్పిడిలో సహకారాన్ని పెంచుకోవడంపై మోదీ దృష్టి పెట్టారు. ఈ పర్యటన భారత్-సైప్రస్ సంబంధాలను బలోపేతం చేస్తుందని, జి7 సదస్సుకు ముందు యూరోపియన్ దేశాలతో దౌత్య సంబంధాలను మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు.

## సీఎం వినియోగించే హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం

కేంద్ర మంత్రికి త్రుటిలో తప్పిన ప్రమాదం

**టి మీడియా, జూన్ 16, తిరుపతి :**



ఆంధ్రప్రదేశ్‌లో సీఎంతో పాటు వీఐపీలు జిల్లాల పర్యటనలకు ఉపయోగించే హెలికాప్టర్‌లో తరచూ సాంకేతిక లోపం తలెత్తడం తీవ్ర కలకలం రేపుతోంది. తాగాజా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈ ఉదయం తిరుమలలో స్వామివారి దర్శనం ముగించుకుని, తిరుపతి నుంచి కృష్ణపట్నం పోర్టుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇక ఆయన ఎయిర్ పోర్టుకు వెళ్లేందుకు అధికారులు సీఎం, ఇతర ప్రముఖులు వినియోగించే రాష్ట్ర ప్రభుత్వ హెలికాప్టర్‌ను సిద్ధం చేశారు. ఇక బయల్దేరేందుకు సిద్ధమైన మంత్రి హెలికాప్టర్ ఎక్కారు. హెలికాప్టర్ గాల్లోకి ఎగిరే తరుణంలోనే అందులో సాంకేతిక లోపం తలెత్తింది. గమనించిన పైలట్ అప్రమత్తమై వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు వెంటనే హెలికాప్టర్‌ని ఆపివేశారు. దీంతో కృష్ణపట్నం పర్యటనను రద్దు చేసుకుని పీయూష్ గోయల్ ఢిల్లీ వెళ్ళిపోయారు.అయితే వీఐపీలు ప్రయాణించే ఈ హెలికాప్టర్ ఇలా ఇబ్బంది పెట్టడం ఇదే మొదటిసారి ఏం కాదు. ఇంతకు ముందు సీఎం పర్యటనల్లోనూ ఈ హెలికాప్టర్‌లో ఇలాగే కొన్ని సార్లు సాంకేతిక సమస్యలు తలెత్తినట్టు తెలుస్తోంది. వీఐపీలు ప్రయాణించే హెలికాప్టర్‌లో ఇలా తరచూ లోపాలు రావడం అధికార యంత్రాంగం చిత్తశుద్ధిని ప్రశ్నార్థకంగా మారుస్తోంది.అయితే, ఇలా హెలికాప్టర్‌లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంపై రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సీరియస్‌గా అయ్యారు. హెలికాప్టర్ సాంకేతిక లోపాలు, భద్రతా సమస్యలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కి ఆదేశాలు జారీ చేశారు. ఈ హెలికాప్టర్‌ని వీఐపీ ప్రయాణాలకు వాడొచ్చా, వద్దా అన్న విషయంపై సమగ్రంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ ఘటనతో, వీఐపీల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా చూసుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఇకపై మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. కచ్చితంగా తనిఖీలు చేసి, ప్రతి హెలికాప్టర్ సురక్షితంగా ఉందా అని చూసి గాని ప్రయాణాలు జరగకూడదని వారు హెచ్చరిస్తున్నారు.తరచూ ఈ హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు వస్తున్నందున ఈ హెలికాప్టర్ వినియోగించవచ్చా లేదా స్పష్టంగా పేర్కొంటూ ఒక నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.



## మాజీ మంత్రి హరీశ్‌రావుకు స్వల్ప అస్వస్థత

**టి మీడియా, జూన్ 16,హైదరాబాద్ బ్యూరో :**

మాజీ మంత్రి హరీశ్‌రావుకు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో సికింద్రాబాద్ బేగంపేట కిమ్స్ ఆసుపత్రిలో సాయంత్రం 7 గంటల సమయంలో అడ్మిట్ అయ్యారు. సాయంత్రం తెలంగాణ భవన్‌లోనే స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. హరీశ్ రావును పరామర్శించేందుకు హుటాహుటిన కిమ్స్ ఆసుపత్రికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు నాయకులు ఆసుపత్రికి చేరుకున్నారు.

## భారీగా నకిలీ రెవెన్యూ రికార్డులు, డీకేటీ పట్టాలు తయారు

**టి మీడియా, జూన్ 16,రాయచోటి :**




అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలో నకిలీ రెవెన్యూ రికార్డులు, డీకేటీ పట్టాలు తయారు చేస్తున్న రెవెన్యూ సిబ్బందిపై జిల్లా యంత్రాంగం కొరడా ఝుళిపించింది. పక్కా సమాచారంతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నకిలీ దస్త్రాలను కలిగి ఉన్న సిబ్బంది ఇళ్లపై దాడులు చేయించారు. రాయచోటి మండలం సిబ్యాలలో మాజీ వీఆర్వో నాగరాజు ఇంట్లో రెవెన్యూ అధికారులు, పోలీసులు సోదాలు చేశారు. వీఆర్వోగా పనిచేసిన నాగరాజు గతంలో భారీగా నకిలీ రెవెన్యూ రికార్డులు, అడంగల్, డీకేటీ పట్టాలు తయారు చేసినట్లు గుర్తించారు.ఆయన మరణించినా కుటుంబ సభ్యులు కూడా ఇదే పంథా కొనసాగిస్తున్నట్లు తేలడంతో ఆయన ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు. నాగరాజు ఇంట్లో పెద్ద ఎత్తున నకిలీ రికార్డులు, డీకేటీ పట్టాలు బయటపడ్డాయి. రాయచోటి పట్టణంలోని డిప్యూటీ తహసీల్దార్, మరో రెవెన్యూ సిబ్బంది ఇంట్లోనూ సోదాలు చేస్తున్నారు. ఇక్కడ కూడా నకిలీ పట్టాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వీటిపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆరా తీస్తున్నారు. భూముల ఆక్రమణదారుల నుంచి పెద్దమొత్తంలో డబ్బులు తీసుకుని రెవెన్యూ సిబ్బంది ఇలాంటి నకిలీ పట్టాలు సృష్టించినట్లు తెలుస్తోంది.

# సర్కార్ బడుల్లో చదివే పేదింటి పిల్లలకు స్కాలర్‌షిప్ ఛాన్స్

**టిటి మీడియా, జూన్ 16, ఢిల్లీ బ్యూరో :**

కేంద్ర ప్రభుత్వం యేటా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ అందిస్తున్న సంగతి తెలిసిందే. 2025-26 విద్యా సంవత్సరానికి కూడా ఈ పథకాన్ని అమలు చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 8వ తరగతి తర్వాత విద్యార్థుల డ్రాప్‌ఔట్ కాకుండా నివారించి, వారిని చదువుకునేందుకు ప్రోత్సహించడం, ప్రాథమిక విద్యను కొనసాగించడమే లక్ష్యంగా కేంద్ర సర్కార్ ఈ పథకాన్ని అమలు చేస్తుంది. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ విధానంలో ఆగస్టు 31, 2025వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ ()కు సంబంధించిన ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోవచ్చు. ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో, స్థానిక సంస్థల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరం 8వ తరగతి చదువుతూ ఉన్న విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు.



అలాగే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 3.50 లక్షలకు మించకుండా ఉండాలి. 7వ తరగతిలో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఎస్సీ/ ఎస్టీ విద్యార్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుంది. ఈ పథకానికి ఎంపికైన లక్ష మంది విద్యార్థులకు నెలకు రూ. 1000 చొప్పున ఏడాదికి మొత్తం రూ. 12000 స్కాలర్‌షిప్‌గా అందిస్తారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ పూర్తిచేసే వరకు ఉపకారవేతనం లభిస్తుంది. అయితే కేంద్రీయ విద్యాలయాలు, నవోదయలు, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ వర్తించదు. విద్యార్థుల వయసు 13 నుంచి 15 సంవత్సరాల వయస్సులో కలిగిన 8వ తరగతి విద్యార్థులు అందరూ ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థుల ఎంపికకు రాష్ట్రస్థాయిలో రెండు పేపర్ల రాత పరీక్షలు నిర్వహిస్తారు .ఆసక్తి కలిగిన విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ ద్వారా నేరుగా ఆన్‌లైన్‌లో ఆగస్టు 8, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్షల్లో ప్రతిభకనబరచిన విద్యార్థుల బ్యాంకు ఖాతాలో ఏడాదికి రూ. 12 వేలు చొప్పున డైరెక్ట్ గా స్కాలర్‌షిప్ జమ చేస్తారు. ఈ స్కాలర్‌షిప్ అత్యధికంగా 4 సంవత్సరాల పాటు అంటే తొమ్మిదో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ప్రభుత్వం అందిస్తుంది.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు

**టీ మీడియా,జూన్ 16, పెద్దపల్లిబ్యూరో :**



ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన,ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన సెట్టు సురేష్ పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్ని కబేరాలు ( గేదేలు,ఆవులు,ఎద్దులు) కోయడానికి ఎన్ని షాపులకు అనుమతులు ఉన్నాయో వివరాలు తెలుప గలరని కోరుతూ, దరఖాస్తు చేసుకోగా జిల్లా కలెక్టరేట్ సి విభాగం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం పెద్ద కాల్వల గ్రామానికి చెందిన బోంగు రాజమ్మ,భర్త మల్లయ్య,తనకు బోదకాలు ఉన్నందున దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,పీడీ డీఆర్డీఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం తోగ్రాయి గ్రామానికి చెందిన పాలకుర్తి లక్ష్మి గ్రామ శివారు సర్వే నెంబర్ 645 లో తమ కుటుంబానికి చెందిన భూములను తనకు తన కుమారునికి తెలియకుండా రెండవ కోడలు పాలకుర్తి రజిత తన పేరు మీద పహాణీలో పట్టాదారుగా నమోదు చేస్తుందని,చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తమ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఆర్డీఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లఅవకతవకలపై ఫిర్యాదు

- అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్

**టీ మీడియా, జూన్ 16,వనపర్తి బ్యూరో :**



ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ జాబితాలో అవకతవకలు. ఇల్లు ఉన్నవారికి, నాయకులకు ఇచ్చారు. ఇల్లు లేని వారికి మొండి చేయి చూపారు.ఎంక్వయిరీ చేయాలని సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక. జిల్లా కలెక్టర్ ఆఫీసులో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు నాయకులు ఇందిరమ్మ ఇళ్ల జాబితాపై ఫిర్యాదు చేశారు. అక్కడే ఉన్న ఎమ్మెల్యే కల్పించుకుని ఇందిరమ్మలలో కమిటీలదే ఫైనల్ అని, ఏదైనా ఉంటే లిస్టులో వాటిని మీరే గుర్తించి చెప్పండి తీసివేస్తాము అని చెప్పడంతో వారం రోజుల్లో రుజువు చేస్తామని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో పలుమార్లు జాబితాను మారుస్తూ, ఆఖరిగా బీదవారి పేర్లు తీసి వేసి నాయకుల బంధువులకు, కోటీశ్వరులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం దేనికి సంకేతం అని ఇలాంటి పర్యవేక్షణ లేకుండా నాయకులు చెప్పిన జాబితా ఓకే చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పై అధికారులకు ఫిర్యాదు చేసి అన్ని పార్టీలతో కలిపి ధర్నాకు పిలిపినిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్,గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, మాజీ కౌన్సిలర్ కొండన్న, గడ్డం మీది గోపాల్, శాంతన్న, శివకుమార్ కృష్ణయ్య దేశి నాగరాజు, రామస్వామి, కురుమూర్తి , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని నారాయణ పాఠశాల సీజ్

**టీ మీడియా, జూన్ 16,వరంగల్ బ్యూరో:**



హనుమకొండలోని హంటర్ రోడ్ లో కార్పొరేట్ నారాయణ పాఠశాల అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో అడ్మిషన్స్ మరియు తరగతులు నిర్వహిస్తున్నారని వెళ్లి పాఠశాలలో ఇలాంటి పర్మిషన్ లేవని ఇలాంటి కార్పొరేట్ పాఠశాలలు నగరంలో విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ నారాయణ పాఠశాలను మండలా విద్యాసాక అధికారి పాఠశాలను సీజ్ చేశారు.

## బీసీఎఫ్ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక

**టీ మీడియా, జూన్ 16, వనపర్తి బ్యూరో :**




వెనుకబడిన కులాల సమాఖ్య (బీసీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు నాగనమోనీ చెన్న రాములు ముదిరాజ్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీసీఎఫ్ జిల్లా అధ్యక్షునిగా పెల్లి విల్లా తిరుపతయ్య యాదవ్ (ఎల్ఐసి అడ్వైజర్) ను ఎన్నిక చేసి నియామక పత్రాన్ని అందించడం జరిగింది. ఇప్పటివరకు జిల్లా అధ్యక్షుడిగా పని చేసిన గుంటి కురుమూర్తిని ప్రమోట్ చేస్తూ వెనుకబడిన కులాల సమాఖ్య బిసిఎఫ్ అనుబంధ సంస్థ అయినా బీసీ విద్యార్థి ఫెడరేషన్ ( బీసీఎస్ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగింది .బీసీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన కురుమూర్తికి ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రంలో బీసీ విద్యార్థి ఫెడరేషన్ బలోపేతం చేయాలని అన్ని విద్యాసంస్థల్లో బీసీ ఎస్ఎఫ్ కమిటీలను వేయాలని సూచించారు . ఇప్పటి వరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన పెల్లి విల్లా తిరుపతయ్య యాదవ్ ను జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ వనపర్తి జిల్లాలో బీసీఎఫ్ ను మరింత బలోపేతం చేస్తూ బీసీ ఉద్యమాన్ని ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తూ బీసీల సమస్యలపై కృషి చేస్తూ బీసీల డిమాండ్లను సాధించేందుకు కోసం 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు . ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎక్స్ ఎమ్పిటిసి రామన్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవంతు గౌడ్ రాష్ట్ర స్టూడెంట్స్ వింగ్ అధ్యక్షులు కురుమూర్తి రాష్ట్ర ఎస్సీ ఫెడరేషన్ కార్యదర్శి బహుజన రమేష్ , బీసిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వి . సురేష్, బి సి ఎఫ్ అనుబంధ మహిళా సంఘం మహాజన మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జానంపేట లీలావతి పాల్గొన్నారు .

## 18న ఆర్జిత సేవా టికెట్లను రిలీజ్ చేయనున్న టీటీడీ

**టి మీడియా, జూన్ 16,తిరుమల :**



శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ చెప్పింది. సెప్టెంబర్ నెలకు సంబంధించి వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు త్వరలోనే విడుదల చేయనున్నది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సెప్టెంబర్ నెల కోటాను జూన్ 18న ఉదయం 10గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయబోతున్నది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జూన్ 20న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని చెప్పింది. ఈ టికెట్లు పొందిన వారు జూన్ 20 నుంచి 22న మధ్యాహ్నం 12 గంటలలోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరు కానున్నాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు విడుదల కానున్నాయి. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు పేర్కొంది.అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు టికెట్ల ఆన్ లైన్ కోటాను 23వ తేదీ ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్‌లో రిలీజ్ చేయనుంది. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నది. శ్రీవారి సేవ(తిరుమల-తిరుపతి), పరకామణి సేవ, నవనీత సేవ, గ్రూప్ సూపర్‌వైజర్ల సేవల ఆగస్టు నెల కోటాను జూన్ 25న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల కానున్నాయి. భక్తులందరూ ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్‌లోనే శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరింది.

## ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలి

**టీ మీడియా, జూన్ 16, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కి ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని వినతి పత్రం ఇచ్చిన సందర్భంగాతెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష, యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలోసకల జనులు నిస్వార్థంగా, త్యాగ నిరతితో దశాబ్దాల పాటు చేసిన పోరాటాల ఫలితంగా, బలిదానాల వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందిని అన్నారు.తెలంగాణ కొరకు ఆరు దశాబ్దాలపాటు సాగిన తొలి దశ, మలిదశ ఉద్యమాలలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అన్నారు. దాదాపు 1300 మంది బలిదానాలకు పాల్పడ్డారు. ఇంత ఘనమైన చరిత్రను గత పదేండ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విస్మరించింది. ఫలితంగా ఉద్యమకారులు ఆర్థికంగా, గుర్తింపు లేక మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారంతా తీవ్ర మనోవేదనకు లోనయ్యారు. అన్నారు. గత ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారుల గౌరవాన్ని ఇమిడింప చేస్తామని , ఉద్యమ కారుల సంక్షేమానికి తోడ్పడుతాము అని ఇచ్చిన హామీ తెలంగాణ ఉద్యమకారులకు ఎంతో ధైర్యాన్ని, ఆనందాన్ని ఇచ్చింది. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన ఆ హామీలను నెరవేర్చి, ఉద్యమకారులు ఆత్మగౌరవంతో బతకడానికి తోడ్పడాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు పెన్షన్ ఇవ్వాలి.ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి. సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు వాటా కల్పి%శీ%చాలి. ఉద్యమకారులందరికీ పెన్షన్ ఏర్పాటు చేయాలిఅని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి జిల్లా ఉద్యమ పోరం కన్వీనర్,రమేష్, బండల య్య, ఆర్కే గౌడ్, రామస్వామి,విష్ణు, షమి, జన సమితి మండల అధ్యక్షులు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**టీ మీడియా, జూన్ 16, వరంగల్ బ్యూరో:**



పరకాల పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ని రెండోవార్డ్ కు చెందినటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బొచ్చు అనూష - దశ్వంత్ రెండో వార్డులో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి ఇల్లు నిర్మాణం కోసం ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. గత పది సంవత్సరాలుగా ఏ ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయని గత ప్రభుత్వం కేవలం అసమర్థ పాలన కొనసాగించినదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలను ఆదుకునే రీతిలో నడిపిస్తున్నదని తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కట్టుకుని బాగుపడాలని అర్హులైన వారికి ఇండ్లు %శ్రీ% మంజురు చేసి వారిని ఆదుకునే రీతిలో ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మడికొండ కవిత చంగల్ రావు, మడికొండ లలిత, బొచ్చు అనిల్, కాంగ్రెస్ నాయకులు బొచ్చు సంపత్, ఏం డి,హాజీ చుక్క శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వాసులకు అండగా నిలవాలి

- అమెరికా న్యాయ నిపుణులకు జిల్లెల సూచన

**టీ మీడియా, జూన్ 16, వనపర్తి బ్యూరో :**



అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అమెరికాలో ఇబ్బందులు ఎదురుకుంటున్న తెలంగాణ విద్యార్థులు, ఎన్.ఆర్.ఐ.లకు న్యాయపరంగా అండగా ఉండాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అమెరికా న్యాయ నిపుణుల బృందానికి సూచించారు.సోమవారం ప్రజా భవన్ లో టీ.పీ.సీ.సీ. ప్రవాసి విభాగం కన్వీనర్ బొజ్జ అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా న్యాయ శాఖ ఆటార్నిలు జోషువా డాల్రింపుల్, యహ్వా తాబిట్, సోమిరెడ్డి సంతోష్ రెడ్డి, విజయ్ ఎల్లారెడ్డితో కూడిన న్యాయ నిపుణుల బృందం చిన్నారెడ్డి తో మర్యాద పూర్వకంగా భేటీ అయింది.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ అమెరికాలో నివాసం ఉంటున్న వారితో పాటు ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్లిన విద్యార్థులు కూడా తీవ్ర భయాందోళనలతో ఉన్నారని అన్నారు. వారికి ఇమ్మిగ్రేషన్, వీసాలు, ఉద్యోగ అభద్రత, కార్పొరేట్ లీగల్ సపోర్ట్ అందించాలని చిన్నారెడ్డి అమెరికా న్యాయ నిపుణులకు సూచించారు.అంతర్జాతీయ స్థాయిలో న్యాయ సేవలు అందించే అమెరికా సంస్థ తెలంగాణలో తమ సేవలను ప్రారంభించడం రాష్ట్ర వాసులకు భరోసా నిస్తుందని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ప్రవాస భారతీయుల వీసా సమస్యలపై, అమెరికాలో వ్యాపారం చేయదలచిన సంస్థలకు న్యాయ సహాయం, లిటిగేషన్ సేవలు, విద్యార్థులకు యూఎస్ శిక్షణ అవకాశాలు %-% ఇవన్నీ హైదరాబాద్ నుంచే నిర్వహించేందుకు సోమిరెడ్డి లా గ్రూప్ సీ.ఈ.వో. సంతోష్ రెడ్డి ముందుకు రావడం హర్షణీయమని చిన్నారెడ్డి అన్నారు. తెలంగాణను గ్లోబల్ లీగల్, టెక్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ఇది ఒక గొప్ప అడుగు అని ఆయన అన్నారు.అమెరికాలోని సోమిరెడ్డి లా గ్రూప్ వ్యవస్థాపకుడు, సీ.ఈ.వో. సోమిరెడ్డి సంతోష్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం చిన్నారెడ్డిని కలిసింది.

## ప్రజావాణిలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జూన్ 16, వనపర్తి బ్యూరో :**



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజా వినతులను స్వీకరించారు.ప్రజావాణికి వచ్చే ప్రజా వినుతులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సూచించారు.ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిజమైన లబ్ధిదారులను గుర్తించి పథకాల ఫలాలను అందించేందుకు కృషి చేయాలి అన్నారు.ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, గృహ జ్యోతి, లాంటి పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు అందరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.




## అంగన్వాడీ కేంద్రంలో బడి బాట,అక్షరాభ్యాసం

- పిల్లల భవితకు పూల బాట

**టీ మీడియా,జూన్ 16,గోదావరిఖని :**

ప్రాజెక్ట్ సి డి పి ఓ,ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ 39వ డివిజన్ మాతంగి కాలని లో అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా అక్షరభ్యాసం చేయించి, ర్యాలీ నిర్వహించి సెంటర్లకు అందుతున్న సేవలపై తల్లులకు వివరించారు.ఈ మేరకు అంగన్వాడీ టీచర్లు స్వప్న,పద్మ,సుజాత మాట్లాడుతూ...చిన్నారుల సమగ్ర అభివృద్ధి అంగన్వాడీ కేంద్రాల్లోనే సాధ్యం అని తెలిపారు. రెండున్నర నుండి ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలను చేర్పించండి అని సూచించారు.పిల్లలకు ఆటపాటలతో పాటు సృజనాత్మక పెంపొందించే విధంగా విద్యాబోధన ఉంటుందన్నారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులో ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు స్వప్న,పద్మ, సుజాత,ఆర్పి లు లలిత, స్వప్న,తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లెల

**టీ మీడియా, జూన్ 16, వనపర్తి బ్యూరో :**



రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా సోమవారం సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరిని రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు సూచించారు. అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని చిన్నారెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు స్వీకరించాలని శ్రీహరిని ఆశీర్వదించారు.

## మోడీ పాలనలో అద్భుతమైన ప్రగతి

- బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరి నారాయణరెడ్డి

**టీ మీడియా, జూన్ 16, వనపర్తి బ్యూరో :**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల వికసిత్ భారత్ గరీబ్ కళ్యాణ్ సుపరిపాలనపై బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఫోటో ఎగ్జిబిషన్, లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో ప్రొఫెషనల్ మీట్ మరియు పాత్రికేయ సమావేశం అనంతరం నాగవరం నూతన పార్టీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ యూపీఏ పదేళ్ల కాలంలో కేంద్ర పన్నుల వాటా (టాక్స్ డివల్యూషన్ ఫండ్) కింద రాష్ట్రానికి 45,169 కోట్లు రాగా ఎన్డీఏ 10 ఏళ్ల హయాంలో 2,19,860 కోట్లు అందాయని యూపీఏ ప్రభుత్వం కన్నా 387% అధికమని,దేశంలో 12 కొత్త పారిశ్రామిక స్మార్ట్ సిటీలలో రాష్ట్రంలో జహీరాబాద్ లో 3,000 కోట్లతో పారిశ్రామిక స్మార్ట్ సిటీ నిర్మాణంలో ఉందని తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవకు నిదర్శనం అని తెలియజేశారు. తెలంగాణ అభివృద్ధిలో దేశంలోనే రెండో స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బిజెపి గౌని హేమారెడ్డి,మున్నూరు రవీందర్మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి, బి శ్రీశైలం, ఏ రామన్ గౌడ్, బి కుమారస్వామి, ఏ సీతారాములు, ఏ సుమిత్రమ్మపెద్దిరాజు, తిరుమలేష్,మనివర్ధన్, రామ్మోహన్, వారణాసి కల్పన, ఎండి ఖలీల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గడాల గోపీనాథ్ రాజశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు క్రాంతి నాయుడు, బుచ్చిబాబు గౌడ్, తిరుపతిరెడ్డి,ముప్పూరు చెన్నయ్య,విష్ణువర్ధన్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు తంతోజు నవీన్ చారి,రాయన్న సాగర్, విజయ సాగర్, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఎద్దుల రాజు, వాకిటి సుదర్శన్, సత్యనారాయణ రాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా,జూన్ 16, పెద్దపల్లిబ్యూరో :**



పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు,సబ్ సెంటర్ భవనాలు,పాఠశాలల మరమ్మత్తు,కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు,రెసిడెన్షియల్ పాఠశాలల,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని,అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో చేపట్టిన 5 తహసిల్దార్ భవన నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని,ఆ దిశగా పనులు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని,క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు,సిపిఓ రవీందర్ ,ఏవో శ్రీనివాస్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రైతు భరోసా చారిత్రాత్మక ఘట్టం



- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**టీ మీడియా, జూన్ 16, వనపర్తి బ్యూరో :**
రైతు సంక్షేమమే పరమావధిగా భావించి అన్నదాతల ఖాతాల్లో ఏకకాలంలో 9వేల కోట్ల రూపాయలను జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇది చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం రైతు నేస్తం ప్రారంభ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1031 రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేరుగా మాట్లాడడం ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధతను చాటుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన వనపర్తి మండలం నాగవరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, రాయితీపై పనిముట్లు , తుంపర సేద్యం పనిముట్లు, బిందు సేద్యం పనిముట్లు, రాయితీ విత్తనాలు, రాయితీ పంపుసెట్లు, అనేక పథకాల ద్వారా నేడు అన్నదాతలకు లబ్ధి చేకూరుస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, జిల్లా విశాఖ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, పట్టణ మాజీ కౌన్సిలర్లు, వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.జర్నలిస్టుల వాహనాలకు ప్రెస్ స్టిక్కర్లు ఇవ్వాలి

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను కోరిన కమిటీ సభ్యులు**

టీ మీడియా, జూన్ 16, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లాలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల వాహనాలకు గుర్తింపుగా ప్రెస్ స్టిక్కర్లు ఇవ్వాలని ప్రెస్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను కలిసిన ప్రెస్ కమిటీ సభ్యులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రెస్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విధి నిర్వహణలో జర్నలిస్టులకు పోలీసులు విధిస్తున్న ఫైన్ లతో సతమతమవుతున్నారని తెలిపారు. పత్రికా సమావేశాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల కవరేజ్ చేయడానికి హడావిడిగా వెళుతున్న సందర్భాల్లో విధుల్లో ఉన్న పోలీసులు జర్నలిస్టుల వాహనాలకు ఫైన్ లు వేస్తున్నారని అన్నారు. ఈ సమస్య నుంచి జర్నలిస్టులకు ఉపశమనం కల్పించాలని, అందుకోసం పోలీస్ శాఖ నుంచి ప్రత్యేకంగా రూపొందించిన జర్నలిస్టు ప్రెస్ స్టిక్కర్లను అందించి ఫైన్ ల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. స్పందించిన జిల్లా ఎస్పీ త్వరలోనే జర్నలిస్టు ల వాహనాల కోసం ప్రత్యేకంగా ప్రెస్ స్టిక్కర్లు తయారుచేసి అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కమిటీ సభ్యులు బోలేమోని రమేష్, బొడ్డుపల్లి లక్ష్మణ్, యాదిరెడ్డి, కుమార్, శేఖర్ యాదవ్, శ్రీనాథ్, పురుషోత్తం, ప్రవీణ్, గోపాలకృష్ణ, తిరుపతి, గట్టు శేఖర్, ముంత రవి, ఫోటో జర్నలిస్ట్ అంజి , నక్క కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల వాహనాలకు ప్రెస్ స్టిక్కర్లు ఇవ్వాలి

- **జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను కోరిన కమిటీ సభ్యులు**

**టీ మీడియా, జూన్ 16, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లాలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల వాహనాలకు గుర్తింపుగా ప్రెస్ స్టిక్కర్లు ఇవ్వాలని ప్రెస్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను కలిసిన ప్రెస్ కమిటీ సభ్యులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రెస్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విధి నిర్వహణలో జర్నలిస్టులకు పోలీసులు విధిస్తున్న ఫైన్ లతో సతమతమవుతున్నారని తెలిపారు. పత్రికా సమావేశాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల కవరేజ్ చేయడానికి హడావిడిగా వెళుతున్న సందర్భాల్లో విధుల్లో ఉన్న పోలీసులు జర్నలిస్టుల వాహనాలకు ఫైన్ లు వేస్తున్నారని అన్నారు. ఈ సమస్య నుంచి జర్నలిస్టులకు ఉపశమనం కల్పించాలని, అందుకోసం పోలీస్ శాఖ నుంచి ప్రత్యేకంగా రూపొందించిన జర్నలిస్టు ప్రెస్ స్టిక్కర్లను అందించి ఫైన్ ల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. స్పందించిన జిల్లా ఎస్పీ త్వరలోనే జర్నలిస్టు ల వాహనాల కోసం ప్రత్యేకంగా ప్రెస్ స్టిక్కర్లు తయారుచేసి అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కమిటీ సభ్యులు బోలేమోని రమేష్, బొడ్డుపల్లి లక్ష్మణ్, యాదిరెడ్డి, కుమార్, శేఖర్ యాదవ్, శ్రీనాథ్, పురుషోత్తం, ప్రవీణ్, గోపాలకృష్ణ, తిరుపతి, గట్టు శేఖర్, ముంత రవి, ఫోటో జర్నలిస్ట్ అంజి , నక్క కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**టీ మీడియా,జూన్ 16, గోదావరిఖని :**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సోమవారం హైదరాబాద్‌లో నూతన తెలంగాణ రాష్ట్ర పశువర్ధక, మత్స్య,డైరీ డెవలప్మెంట్, క్రీడల,యువజనుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పదవి చేపట్టిన డాక్టర్ వాకిటి శ్రీహరి నాయకత్వంలో రాష్ట్ర పశువర్ధక,మత్స్య,డైరీ రంగాల అభివృద్ధికి తోడ్పడే విధంగా,సమగ్ర విధానాలు అమలు చేయాలన్న ఆకాంక్షను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వ్యక్తపరిచారు.రాష్ట్రంలోని యువతకు మెరుగైన అవకాశాలు,క్రీడల్లో ప్రోత్సాహం,గ్రామీణ ప్రాంతాలలో పశువుల సంరక్షణ,మత్స్య,డైరీ రంగాల్లో ఆధునికీకరణ కోసం రామగుండం నియోజకవర్గం తరఫున తన సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.

# సింగరేణి మట్టిలో అరుదైన మూలకాలు

- **ఇంటర్నేషనల్ మార్కెట్‌లో అత్యంత డిమాండ్**

**టిటి మీడియా, జూన్ 16,హైదరాబాద్ బ్యూరో**
ఇంటర్నేషనల్ మార్కెట్‌లో అత్యంత డిమాండ్ ఉన్న అనేక రకాల 'అరుదైన భూ మూలకాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్-ఆర్ఈఈ) సింగరేణి మట్టిలో ఉన్నట్లు గుర్తించింది. సింగరేణి బొగ్గు గనుల్లో తవ్విన మట్టిని, విద్యుత్? కేంద్రాల నుంచి వెలువడుతున్న బూడిదను ప్రయోగ శాలల్లో పరిశీలించి వీటి ఉనికిని గుర్తించినట్లు కేంద్ర బొగ్గు శాఖకు సింగరేణి నివేదించింది. మట్టిలో కలసిపోయి ఉన్న ఆర్ఈఈలను వ్యాపార వస్తువులుగా మార్చే స్థాయిలో వెలికితీయాలంటే ఏం చేయాలో రీసెర్చ్? చేసి చెప్పాలంటూ ఇటీవల కన్సల్టెన్సీ సంస్థ డెలాయిట్‌కు బాధ్యతలు అప్పగించింది.ఆర్ఈఈలు : మనిషి రోజువారీ జీవితాన్ని మరింత సులభతరం చేయడానికి జరుగుతున్న ప్రయోగాలు, చేస్తున్న ఆవిష్కరణల్లో అరుదైన మూలకాలు, ఖనిజాల పాత్ర కీలకం. వీటిని సిరామిక్, వైద్య పరికరాలు, గ్లాస్, రంగులు, ఐరన్ పరిశ్రమల్లో, రాకెట్ సైన్స్, అణు రియాక్టర్లలో వాడతారు. ఈ మూలకాలతో వ్యాపారం చేస్తే తమ ఆదాయం పెరగడంతో పాటు దేశ ఖనిజ రంగానికి సైతం మేలు జరుగుతుందని సింగరేణి స్పష్టం చేసింది. మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో 1,200 మెగావాట్ల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యమున్న సింగరేణి థర్మల్ ప్లాంట్ నుంచి వేల టన్నుల ఫ్లైయాష్ (బూడిద) వెలువడుతోంది.



దీన్ని భువనేశ్వర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటీ) ప్రయోగశాల్లో పరీక్ష చేయిస్తే ఆర్ఈఈలు ఉన్నట్లు తేలింది.మూలకాల ఉనికిని కనుగొనడానికి : ఖమ్మం జిల్లా కల్లూరు అటవీ ప్రాంతంలోని మట్టిలో, రామగుండం ప్రాంతంలో సింగరేణికి ఉన్న ఉపరితల బొగ్గు గని నుంచి తవ్విన మట్టిలోనూ వీటిని గుర్తించారు. వీటిలో ప్రధానంగా సిరియం, లాంథనం, నియో డిమియం, ప్రెసియో డిమియం, గాడోలినియం, డిస్ప్రోజియం, లుటీషియం వంటి 14 రకాల అరుదైన మూలకాలు ఉన్నట్లు గుర్తించినట్లు కేంద్రానికి సింగరేణి సంస్థ నివేదికలో తెలిపింది. జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థకు చెందిన శాస్త్రవేత్తలతో చేయించిన పరిశోధనల్లోనూ రామగుండం రెండో ఉపరితల గని మట్టిలో వెనేడియం, స్ట్రాంటియం, జిర్కోనియం ఉన్నట్లు నివేదికలో తెలిపారు. ఇలాంటి కీలక మూలకాల ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం ఉన్నట్లు కేంద్ర బొగ్గుశాఖకు ఈ సంస్థ తెలిపింది. బొగ్గు గనులున్న అన్ని ప్రాంతాల మట్టిలో ఉన్న మూలకాల ఉనికిని కనుగొనడానికి, విశ్లేషించడానికి త్వరలోనే జియో సైన్స్ ల్యాబొరేటరీ ఏర్పాటుకు సింగరేణి చర్యలు మొదలెట్టింది.కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టాలన్న ఉద్దేశంతో ఇప్పటికే జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ(ఎన్ఎండీసీ)తోపాటు ఈ రంగంలో అనుభవమున్న ఇతర సంస్థలతోనూ చర్చిస్తున్నామని సింగరేణి సీఎంజీ బలరాం తెలిపారు. ఆస్ట్రేలియా క్వీన్స్‌లాండ్ ప్రభుత్వ సహకారంతో కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలో ఉమ్మడిగా పని చేసేందుకు చర్చిస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో కలిసి జాయింట్ వెంచర్ల ఏర్పాటుకు సైతం అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. త్వరలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే కీలక ఖనిజాల గనుల వేలంలోనూ పాల్గొనడానికి సంసిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.



## గోదావరి నది పుష్కర ఘాట్ శుద్ధి

**టీ మీడియా,జూన్ 16, గోదావరిఖని :**
వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ గోదావరి నది తీరాన ప్లాస్టిక్ బాటిళ్లు,క్యారీ బ్యాగులు,ఇతర చెత్త ఏరి శుద్ధి చేశారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, వార్డు అధికారులు,ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ మెప్మా టిఎంసి మౌనిక,సి ఓ లు,ఆర్ పి లు,సానిటరీ జవాన్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

- **సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య**

**టీ మీడియా, జూన్ 16, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం ఆరో వార్డులో చాటలు, బుట్టిలు, పోరకలు అల్లుతూ జీవనం కొనసాగించే నిరుపేద ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బాలమ్మ కి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సామాజిక కార్యకర్త ఆరో వార్డు యువ నాయకుడు గౌనికాడి యాదయ్య కోరారు. ఈ నిరుపేద కుటుంబం ఇదే గుడిసెలో సుమారు 30 సంవత్సరాలుగా ఉంటున్నారు. ఏ ఒక్క రాజకీయ నాయకుడు కూడా ఇప్పటి వరకు ఈ కుటుంబం గురించి పట్టించుకున్న నాథుడే లేడు. ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు వచ్చి వీరి ఇంటి దగ్గర భోజనం చేసి ఫోటోలు దిగి వెళ్ళాడు గానీ ఈరోజు వరకు అతను కూడా పట్టించుకోలేదు. కనుక వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా కలెక్టర్ స్పందించి వనపర్తి పట్టణంలోని ఆరో వార్డులో పూరి గుడిసెలో నివసించే బాలమ్మకి ఇందిరమ్మ ఇంటికి పెట్టుకున్న దరఖాస్తును పరిశీలించి ఆమెకు వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య తో పాటు కాలనీవాసులు కూడా కోరడం జరిగింది.



## మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరి

**టీ మీడియా ,జూన్ 16 ,ఆత్మకూరు :**
తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నేడు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, డైరీ డెవలప్మెంట్, క్రీడలు మరియు యువజనుల శాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన డా. వాకిటి శ్రీహరిఉదయం 10:14ని "లకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు సమక్షంలో నేడు పదవి బాధ్యతలు చేపట్టిన మంత్రి వాకిటి శ్రీహరి. అనంతరం పదవి బాధ్యతలు చేపట్టిన మంత్రివర్యులకు రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంపీలు , ఏ సి సి సభ్యులు వంశీచంద్రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, మరియు పలు కార్పొరేషన్ల చైర్మన్లు పలు శాఖల అధికారులు తదితరులు గౌరవ మంత్రి గారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ అభిమాన నాయకుడు మంత్రిగా పదవీ బాధ్యతలు చేపడుతున్న శుభ సందర్భాన మక్తల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి మరియు రాష్ట్ర నలుమూలల నుండి ముదిరాజ్ బంధుమిత్రులు, కాంగ్రెస్ మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిధులు మంజూరు చేసేందుకు రూ.30వేలు

- **ఏసీబీ ఎంట్రీతో సీన్ సితార్!**



**టి మీడియా, జూన్ 16,మార్కాపురం:**
ప్రకాశం జిల్లా మార్కాపురంలోని ఇరిగేషన్ కార్యాలయంలో అవినీతి వేళ్ళూనుకుని పోయింది. పనులు చేసిన కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు మంజూరు చేయాలంటే లంచాలు ఇస్తేకాని కొంతమంది అధికారులు పనిచేయడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా తమ బిల్లులు ఆగిపోతాయన్న భయంతో ఎవరూ అధికారుల అవినీతిని బయట పెట్టేందుకు ముందుకురావడం లేదు. అయితే మార్కాపురం ఇరిగేషన్ శాఖలోని అంతులేని అవినీతిపై విసిగివేసారిన ఓ కాంట్రాక్టర్ ధైర్యం చేసి ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ఇరిగేషన్ శాఖ అవినీతి బాగోతం బట్టబయలైంది.ప్రకాశంజిల్లా మార్కాపురం ఇరిగేషన్ కార్యాలయంలో శ్రీనివాసరావు అనే వ్యక్తి సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే శ్రీనివాసరెడ్డి అనే కాంట్రాక్టర్ గతంలో 30 లక్షలు విలువ చేసే రోడ్డు పనులు చేశారు. ఆ పనులకు సంబంధించిన బిల్లులను తన శాఖకు చెందిన ఉన్నతాధికారుల చేత మంజూరు చేయించాలని సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు దగ్గరకు వచ్చారు. అయితే ఆ పని చేసిపెట్టేందుకు శ్రీనివాస్‌రావు కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నుంచి 30 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. కాగా లంచం ఇవ్వడానికి ఇష్టపడని కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డి ఒంగోలు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.బాధిత కాంట్రాక్టర్ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ఏసీబీ అధికారులు పక్కా పథకం ప్రకారం రంగంలోకి దిగి శ్రీనివాసరావు పై నిఘా ఉంచారు. అనుకున్న ప్రకారం సోమవారం మార్కాపురంలోని తన కార్యాలయంలో కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటుండగా సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నెల్లూరు జిల్లా ఏసీబీ డిఎస్పి ఎస్. శిరీష ఆధ్వర్యంలో పలువులు ఏసిబి సిఐలు, సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు. అలాగే పట్టుబడ్డ శ్రీనివాసరావుకు సంబంధించిన గదిలో సోదాలు కూడా చేశారు.



# రిజర్వ్ ఫారెస్ట్‌లో హై టెన్షన్..

## అధికారులపైకి తిరగబడ్డ గిరిజనులు

**టి మీడియా, జూన్ 16,ఏటూరునాగారం :**



ఖరీఫ్ సీజన్ ఆరంభమవుతుందంటె పోడు భూముల వద్ద గొడవలు, అటవీశాఖ అధికారులు పోడు రైతుల మధ్య ఘర్షణ వాతావరణం కామన్‌గా చూస్తుంటాం. కానీ ఇప్పుడు ఏకంగా కొందరు గిరిజనులు రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో నివాస గృహాలను ఏర్పాటు చేసుకున్నారు. ఆ నివాస గృహాలను తొలగించడం కోసం అటవీశాఖ అధికారులు చేసిన ప్రయత్నం పచ్చటి అడవినిరణరంగంగా మార్చింది. వివరాల్లోకి వెళితే.. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు,చల్పాక గ్రామాల మధ్య రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో సుమారు 45 మంది ఆదివాసీలు నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్నారు. రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో నివాసగృహాలు ఏర్పాటు చేసుకోవడం నేరమని సూచించిన అటవీశాఖ అధికారులు ఇప్పటికే పలు సందర్భాలలో వారికి నోటీసులు ఇచ్చారు. కాళీ చేసి వెళ్ళాలని ఆదేశించారు. కానీ ఇల్లు లేని తాము ఇక్కడే ఉంటామని గిరిజనులంతా భీష్మించుక కూర్చున్నారు. ఇక్కడి నుండి కదలాలంటే తమకు మరో మార్గం చూపాలని, ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఎన్ని నోటీసులు వచ్చినా ఎన్నిసార్లు హెచ్చరించిన అక్కడినుండి వెళ్లకపోవడంతో సోమవారం ఉదయం అటవీశాఖ అధికారులు, పోలీసుల సహాయంతో వెళ్లి గూడెం కాళీ చేయించే ప్రయత్నం చేశారు. జేసిబీలు, దోజర్ల సహాయంతో వాళ్ళ గుడిసెలు నీలమట్టం చేసేందుకు ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, స్థానికుల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కర్రలు, కారం పొట్లాలు, కొడవళ్లతో తిరగబడ్డ గిరిజనులు జెసిబిలను అక్కడినుంచి ఉరికించారు.. అటవీశాఖ అధికారులపై తిరగబడ్డారు. వారిపై కారం చల్లి పరుగులు పెట్టించారు.అయితే రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఇలా నిర్మాణాల చేపట్టడం నేరమంటున్న అటవీశాఖ అధికారులు వెంటనే ఖాళీ చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే పలుదాఫాలు నోటీసులు ఇచ్చి వారిని నచ్చజెప్పి ఖాళీ చేయించడానికి ప్రయత్నించినా వినకుండా తమ పైన కర్రలు, కారం, కొడవళ్ళతో దాడిచేసి గాయపరిచారని ఆరోపించారు. విధులకు ఆటంకం కలిగించి గాయపరిచిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన కుడా చైర్మన్, ఎమ్మెల్యే

**టీ మీడియా, జూన్ 16, వరంగల్ బ్యూరో:**
హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ గారిని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మరియు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

